WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టై ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

RNI: APTEL/2020/79173 జాతీయ తెలుగు దినపత్రిక
www.swarnasagaram.com

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 52 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | సోమవారం 23 ఫిబ్రవరి 2026 | వెల : 2-00

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

హాజరు కానున్న 10.57 లక్షల మంది విద్యార్థులు

ఒక్క నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

విద్యార్థుల కోసం 1800--425--1531 టోల్ ఫ్రీ నంబర్



స్వర్ణసాగరం అమరావతి

ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు (ఐపీఈ–2026) సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. మంగళవారం రెండో ఏడాది విద్యార్థులకు పరీక్షలు మొదలవుతాయి. రాష్ట్రవ్యాప్తంగా 1,537 పరీక్ష కేంద్రాల్లో 10,57,312 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. పరీక్షలకు ఒక్క నిమిషం ఆలస్యమైనా హాల్లోకి అనుమతించేది లేదని ఇప్పటికే - మిగతా3లో



## పదవీవిరమణ వరకూ పీవీ సునీల్‌కుమార్ సస్పెన్షన్

ముందే క్రిమినల్ ప్రొసీడింగ్స్ తొలగిపోతే అప్పటివరకే పరిమితం


సస్పెన్షన్ ఎత్తేస్తే దర్యాప్తును ప్రభావితం చేస్తారు.. అందుకే పొడిగింపు

స్వర్ణసాగరం అమరావతి

సీనియర్ ఐపీఎస్ అధికారి, ఏపీ సీఐడీ విభాగం మాజీ అధిపతి పీవీ సునీల్‌కుమార్‌పై విధించిన సస్పెన్షన్‌ను రాష్ట్రప్రభుత్వం మరోమారు పొడిగించింది. ఆయనపై నమోదైన క్రిమినల్ ప్రొసీడింగ్స్ తొలగేంతవరకూ లేదా - మిగతా3లో

## తపాలాశాఖ సేవలను మరువలేం

- జీడీఎస్‌ల ద్వారా రాష్ట్రప్రభుత్వ పౌరసేవలు
- ఏపీలో ఎలక్ట్రిక్ సైకిల్ మోడల్‌కు శ్రీకారం చుట్టండి
- గుంటూరులో గ్రామీణ డాక్‌సేవక్ సమ్మేళనంలో సీఎం చంద్రబాబు
- నేను చదువుకునే రోజుల్లో మేమంతా పోస్టుమ్యాన్‌పైనే ఆధారపడేవాళ్లం
- ఉత్తరాలు పంపాలన్నా, ఫిర్యాదులు చేయాలన్నా పోస్టాఫీసుకు వెళ్లేవాళ్లం
- ఏ వార్త అందాలన్నా, పార్సిల్ తేవాలన్నా పోస్టే ఆధారం.



అమరావతి, స్వర్ణసాగరం

'తపాలాశాఖ సేవలను ఎప్పటికీ మరువలేం. 150 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ వ్యవస్థ దేశానికి స్వాతంత్ర్యం రాక ముందునుంచీ పనిచేస్తోంది. స్వాతంత్ర్య ఉద్యమంలోనూ సమరయోధుల మధ్య లేఖలు, పత్రికలు, మనియార్డర్లు చేరవేయడంలో తిరుగులేని పాత్ర పోషించింది. ఇప్పుడూ సరైన లక్ష్యాలు, మార్గనిర్దేశనం చేస్తే గ్రామీణ డాక్ సేవక్‌లు అద్భుతాలు చేయగలరు. ఆ దిశగా పనిచేస్తూ దేశంలో పటిష్ఠమైన లాజిస్టిక్ వ్యవస్థగా తీర్చిదిద్దుతాం. రాష్ట్రప్రభుత్వ పౌరసేవలన్నీ జీడీఎస్ (గ్రామీణ డాక్ సేవక్)ల ద్వారా అందించేందుకు అనువైన అంశాలపై సమగ్ర అధ్యయనం చేస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆదివారం గుంటూరు శివారులోని సత్యసాయి ఆధ్యాత్మిక నగరిలో జరిగిన గ్రామీణ డాక్‌సేవక్ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తపాలాశాఖతో తన అనుబంధాన్ని, దేశచరిత్రలో గ్రామీణ డాక్‌సేవక్‌ల భాగస్వామ్యాన్ని - మిగతా3లో

## ముందు ప్రజల హృదయాలను గెలవండి



- ప్రధాని పదవిని చేరాలంటే అది అవసరం
- మహిళా ఎంపీలను నా సీటు ఆక్రమణకు పంపిస్తారా?
- విపక్షాలది అంత దొల్లతనమా?: మోదీ
- అత్యంత వేగవంతమైన మెట్రోను యూపీలో ప్రారంభించిన పీఎం

2

## యూఎస్ పట్టభద్రుల్లో హిందువులే ఎక్కువ

- ప్రతి 10 మందిలో ఏడుగురు పట్టభద్రులు
- స్థానిక అమెరికన్లలో పది మందిలో నలుగురే

2





## ఆ సదస్సు టర్నింగ్ పాయింట్

- ఏఐ రంగంలో భారత్ అద్భుత విజయాలు
- వాటిని చూసి అధినేతలు ఆశ్చర్యపోయారు
- 'మన్ కీ బాత్'లో

2



## ట్రంప్ మాస్టర్ ప్లాన్.. ఖమేనీ, ఆయన కుమారుడిని అంతం చేసేలా వ్యూహం!

- ఇరాన్ సుప్రీం లీడర్‌ను లక్ష్యంగా చేసుకున్న అమెరికా
- మధ్యప్రాచ్యంలో భారీగా అమెరికా సైనికుల మోహరింపు
- చర్చలకు సిద్ధం.. యుద్ధానికీ సై అంటున్న ఇరాన్
- పరిమిత దాడుల ఆలోచనలో ఉన్నానన్న డొనాల్డ్ ట్రంప్
- పూర్తిస్థాయి యుద్ధానికి దారితీయొచ్చని నిపుణుల హెచ్చరిక

## 2026 ఎన్నికల్లో పెరంబూరు నుంచి పోటీ





# ప్రతి ఇంటికీ హైస్పీడ్ ఇంటర్‌నెట్

అమెండెడ్ భారత్‌నెట్ ప్రాజెక్టు కింద రూ.2,432 కోట్ల ఖర్చు

కేంద్ర ప్రభుత్వంతో ఎంఓసీపై సంతకాలు

ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

పాల్గొన్న కేంద్రమంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, పెమ్మసాని చంద్రశేఖర్




అమరావతి, స్వర్ణసాగరం

రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ రాబోయే ఏడాదిన్నరలో హైస్పీడ్ ఇంటర్నెట్ అందించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. టెలికాం, టెక్నాలజీ రంగంలో ఎలాంటి పైలట్ ప్రాజెక్టు చేపట్టినా.. ఏపీని టెస్ట్‌బెడ్ కింద పరిగణించాలని కేంద్రాన్ని కోరారు. అమెండెడ్ భారత్‌నెట్ ప్రాజెక్టులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో హైస్పీడ్ ఇంటర్నెట్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహకార ఒప్పందం (మెమొరాండమ్ ఆఫ్ కో–ఆపరేషన్) కుదిరింది. దీనిద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని సుమారు 5 లక్షల ఇళ్లకు అమెండెడ్ భారత్ నెట్ ప్రాజెక్టు (ఏబీఎన్‌పీ) కింద ఫైబర్‌నెట్ కనెక్షన్లు అందిస్తారు. రాష్ట్రంలో ఈ పథకం అమలుకు కేంద్రం రూ.2,432 కోట్లు ఖర్చు చేయనుంది. పథకం అమలుకు భారత్ నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఏపీబీఐఎల్) పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌పీవీ ఏర్పాటుచేసింది. ఒప్పందంపై డిజిటల్ భారత్ నిధి అడ్మినిస్ట్రేటర్ శ్యామల్ మిశ్ర, రాష్ట్ర - మిగతా3లో



# గురువుల సన్నిధిలో జ్ఞాపకాల సందడి

**ఘనంగా అంజూరు జెడ్‌పీ హైస్కూల్‌లో 2003--2004 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

స్వర్ణసాగరం- కె వి బి పురం

అంజూరు గ్రామంలోని జెడ్ పి హైస్కూల్ ప్రాంగణం లో ఆదివారం పూర్వ విద్యార్థుల రాకతో కళకళలాడింది. 2003--2004 విద్యాసంవత్సరానికి చెందిన పదో తరగతి విద్యార్థులు దాదాపు 20 ఏళ్ల తరువాత ఒకేచోట చేరి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో అడుగుపెట్టిన ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ జ్ఞాపకాలు కళ్లముందు మెదిలాయి.
మంగళ వాయిద్యాల నడుమ ఉపాధ్యాయులను వేదికపైకి ఆహ్వానించి, శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. గురువులను చూసి పూర్వ విద్యార్థులు ఆప్యాయంగా పలకరించగా, భావోద్వేగ క్షణాలు ఆవిష్కృతమయ్యాయి. "మేము చదువు చెప్పిన పిల్లలు ఇన్నేళ్ల తర్వాత మమ్మల్ని గుర్తుంచుకుని పాఠశాలకు రప్పించడం మా జీవితంలో అరుదైన ఆనందం" అని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. మీ అందరి కృషి, క్రమశిక్షణ మాకు గర్వకారణమని వారు ప్రశంసించారు. విద్యార్థులు స్పందిస్తూ, "మీరు నేర్పిన విద్యే మా జీవితాలకు దిక్సూచి. ఆ రోజుల్లో మీరు అందించిన పాఠాలు, విలువలే ఈరోజు మమ్మల్ని సమాజంలో స్థిరపడేలా చేశాయి" అని కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. గురువుల పట్ల తమకు ఉన్న గౌరవాన్ని, అనుబంధాన్ని వ్యక్తపరిచారు. సమ్మేళనం సందర్భంగా పూర్వ విద్యార్థులు పరస్పరం తమ అనుభవాలను పంచుకున్నారు. ఎవరు ఎక్కడ స్థిరపడ్డారు, ఏ రంగంలో ముందంజలో ఉన్నారు వంటి విషయాలను చర్చించుకున్నారు. పాఠశాల అభివృద్ధి కోసం తాము చేయగల సహకారంపై కూడా చర్చించారు. ప్రస్తుత పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేసి ప్రోత్సహించారు. "మీరు కూడా మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలి. చదువు జీవితాన్ని మార్చగల శక్తి" అని వారికి సూచనలు చేశారు.
స్నేహబంధాలు మరింత బలపడిన ఈ సమ్మేళనం ఆనందోత్సాహాల నడుమ విజయవంతంగా ముగిసింది. భవిష్యత్తులోనూ ఇలాంటి సమావేశాలను తరచూ నిర్వహిస్తూ పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని పూర్వ విద్యార్థులు సంకల్పించారు.

# ముందు ప్రజల హృదయాలను గెలవండి

స్వర్ణసాగరం మేరఠ్

ప్రధానమంత్రి సీట్లో కూర్చోవాలని తపనపడుతున్నవారు ముందుగా ప్రజల హృదయాలను గెలవాలని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. పార్లమెంటులో ప్రధాని సీటును ఆక్రమించుకోవాలని మహిళా ఎంపీలను ఉసిగొల్పడం ద్వారా ఎవరూ ఆ స్థానాన్ని చేరుకోలేరని స్పష్టంచేశారు. మాతృమూర్తుల్ని, సోదరీమణుల్ని ఇలా పార్లమెంటులో ముందుకు నెట్టేంత డొల్లగా మారిపోయారా అని పరోక్షంగా లోక్‌సభ విపక్షనేత రాహుల్‌గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. దేశంలోనే అత్యంత వేగంగా గంటకు 120 కి.మీ. వేగంతో వెళ్లే మెట్రోరైలును ఉత్తర్‌ప్రదేశ్‌లోని మేరఠ్‌లో ఆదివారం మోదీ ప్రారంభించారు.
నమో భారత్ రైలును సైతం జెండా ఊపి ప్రారంభించారు. రూ.12,930 కోట్ల ప్రాజెక్టులనూ జాతికి అంకితం చేశారు. యూపీ సీఎం ఆదిత్యనాథ్‌తో కలిసి మెట్రోలో ప్రయాణించి, విద్యార్థులు, అధికారులతో ముచ్చటించారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించారు.



**కాంగ్రెస్ నగ్నత్వం దేశానికి తెలుసు**

దిల్లీలో నిర్వహించిన ఏఐ సమిట్‌లో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు అర్ధనగ్నంగా నిరసన చేపట్టడాన్ని మోదీ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ తన మురికి రాజకీయాలకు వేదికగా దీనిని మార్చుకుందని విమర్శించారు. విదేశీ అతిథులు కూర్చున్న వేదిక వద్దకు కాంగ్రెస్ నాయకులు వచ్చి గందరగోళం సృష్టించారని తెలిపారు. కాంగ్రెస్ నేతలు సైద్ధాంతికంగా దివాలా తీసి, తమ దారిద్ర్యాన్ని చాటుకున్నారని చెప్పారు. "కాంగ్రెస్ నగ్నత్వం దేశానికి తెలుసు. ఇప్పటికే ప్రజల దృష్టిలో ఆ పార్టీ నేతలు దిగజారిపోయారు. ఇంకా ఇలాంటి పనులు చేయాల్సిన అవసరం ఏముంది? దేశాన్ని అప్రతిష్ఠపాలు చేసేపనిలో కాంగ్రెస్ తీరిక లేకుండా ఉంది. రాజకీయ విభేదాల కంటే వ్యక్తిగత శత్రుత్వంపైనే వారు దృష్టి పెడుతున్నారు. గతంలో నన్ను, నా తల్లిని అవమానించారు. ఇప్పుడు ప్రపంచ నేతల ఎదుట దేశాన్ని అవమానించారు. అన్ని పరిమితుల్ని వారు దాటిపోయారు. తమ చర్యలకు సిగ్గుపడాల్సింది పోయి అదొక గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు. దేశాన్ని గొప్పదిగా చేసేందుకు ప్రజలు అహోరాత్రులు కష్టపడుతుంటే, విజయాలు సాధిస్తుంటే కొన్ని పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయి" అని మండిపడ్డారు. ఇలాంటివాటిని తాను తప్పుపడితే 'విపక్షాలపై విరుచుకుపడ్డ మోదీ' అనే పతాక శీర్షికలు పెట్టొద్దని మీడియాకు విజ్ఞప్తి చేశారు. ఏఐ సదస్సు ఒక అంతర్జాతీయ కార్యక్రమమని, దానిలో భాజపా నేతలెవరూ లేరని చెప్పారు.

**తొలి ఆర్‌ఆర్‌టీఎస్**

దిల్లీ నుంచి మేరఠ్ మధ్య తిరగనున్న నమో భారత్ రైలు దేశంలోనే తొలి 'ప్రాంతీయ శీఘ్ర రవాణా వ్యవస్థ' (రీజనల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్–ఆర్‌ఆర్‌టీఎస్) కిందికి వస్తుంది. ఇది గంటకు 180 కి.మీ.ల వేగంతో ప్రయాణించేలా రూపొందించారు. 82 కిలోమీటర్ల కారిడార్‌ను ప్రధాని జాతికి అంకితం

## భారత ప్రతిభను ఇతర దేశాలకు ధారపోస్తున్నాం

ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అధ్యక్షుడు సామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి. భారత్ ప్రపంచ దేశాలకు ప్రతిభను అందించే కేంద్రంగానే మిగిలిపోయిందని దుయ్యబట్టారు. సొంతంగా గ్లోబల్ టెక్నాలజీ ఉత్పత్తులను సృష్టించలేకపోయిందని విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో పిట్రోడా చేసిన వ్యాఖ్యలపై అధికార బీజేపీ తీవ్రస్థాయిలో స్పందించింది.
ఒక యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సామ్ పిట్రోడా భారత సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలపై కీలక వ్యాఖ్యలు చేశారు. 150 కోట్ల జనాభా కలిగిన దేశం ఇప్పటికీ విదేశీ సాంకేతికతపై ఆధారపడటం దురదృష్టకరమని అన్నారు. 'మనం భారీ స్థాయిలో యువ ప్రతిభను సృష్టించాం, కానీ అది ఇంకా 'ముడి' రూపంలోనే ఉంది. ఈ ప్రతిభ అంతా ప్రపంచవ్యాప్తంగా ఉన్న బహుళజాతి కంపెనీలకు ప్రోగ్రామింగ్, బ్యాంకింగ్, న్యాయ వ్యవస్థలు, తయారీ, లాజిస్టిక్స్ రంగాల్లో సేవ చేయడానికి ఉపయోగపడుతోంది. మనం మన సొంత ప్రతిభను ఇతరులకు సేవ చేయడానికి ధారపోస్తున్నాం' అని పేర్కొన్నారు. అంతేకాకుండా, పిట్రోడా మరికొన్ని ఘాటు వ్యాఖ్యలు చేశారు. భారత్ మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద కంపెనీని గానీ, ప్రపంచ స్థాయి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ను గానీ సృష్టించల్లేదని చెప్పుకొచ్చారు. కనీసం మొబైల్ ఫోన్ల కోసం ఒక ఆపరేటింగ్ సిస్టమ్‌ను కూడా తయారు చేయలేకపోయామన్నారు. ఇంత పెద్ద దేశానికి సొంత ఆపరేటింగ్ సిస్టమ్ లేకపోవడం నిజంగా సిగ్గుచేటని ఘాటుగా వ్యాఖ్యానించారు.
పిట్రోడాకు బీజేపీ కౌంటర్
పిట్రోడా చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా సోషల్ మీడియా వేదికగా పిట్రోడా వ్యాఖ్యలకు ఖండించారు. దేశంలో తయారైన పలు ఆపరేటింగ్ సిస్టమ్‌ల పేర్లను ఆయన ప్రస్తావించారు. 'ముందుగా వాస్తవాలు తెలుసుకోండి. భారత్ వద్ద లినక్స్, మాయ ఓఎస్, ప్రైమ్‌ఓఎస్, భార్‌ఓఎస్, ఇండస్ ఓఎస్, చీ[illegible] వంటి స్వదేశీ ఆపరేటింగ్ సిస్టమ్స్ ఉన్నాయి. అబద్ధాలతో భారత్‌ను కించపరచడమే కాంగ్రెస్ పని' అని ఆయన మండిపడ్డారు. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ అయిన యూపీఐని భారత్ సృష్టించిందని, అది నేడు అనేక దేశాలకు ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. గ్లోబల్ టెక్నాలజీ రంగంలో భారత్ ఇప్పుడు 'నాయకత్వ' పాత్రకు చేరుకుందన్నారు. కరోనా కాలంలో భారత్ స్వదేశీ వ్యాక్సిన్లను తయారు చేసి ప్రపంచ దేశాలకు సరఫరా చేసిందని, రక్షణ రంగంలో కూడా 'మేక్ ఇన్ ఇండియా' వేగంగా పుంజుకుంటోందని చెప్పారు.

## ట్రంప్ మాస్టర్ ప్లాన్.. ఖమేనీ, ఆయన కుమారుడిని అంతం చేసేలా వ్యూహం!

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. ఇరాన్ అణు కేంద్రాలపైనే కాకుండా, ఏకంగా ఆ దేశ అత్యున్నత నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీ, ఆయన వారసుడిగా భావిస్తున్న కుమారుడు మొజ్తాబా ఖమేనీలను లక్ష్యంగా చేసుకునే సైనిక ప్రణాళికలను అమెరికా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రముఖ వార్తా సంస్థ 'ఆక్సియోస్' ఒక కథనాన్ని ప్రచురించింది. ఇరాన్ తదుపరి పాలకుడిగా రేసులో ఉన్న మొజ్తాబా పేరు కూడా ఈ జాబితాలో ఉండటం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇరాన్ విషయంలో అన్ని రకాల ప్రణాళికలతో సిద్ధంగా ఉన్నామని అమెరికా ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఒకవేళ యుద్ధం అనివార్యమైతే ఇరాన్ అగ్ర నాయకత్వాన్ని తొలగించేందుకు కూడా వెనుకాడబోమనీ ట్రంప్ సలహాదారు ఒకరు పేర్కొన్నారు. మరోవైపు, ఇరాన్‌పై పరిమిత దాడులు చేసే ఆలోచనలో ఉన్నారా అన్న ప్రశ్నకు తాను దాని గురించి ఆలోచిస్తున్నానని అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా బదులిచ్చారు. చర్చలకు రావడానికి ఇరాన్‌కు 10–15 రోజులు సమయం ఇస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అమెరికా హెచ్చరికలపై ఇరాన్ కూడా ఘాటుగానే స్పందించింది. తాము చర్చలకు సిద్ధంగా ఉన్నామని, అయితే దాడులు జరిగితే యుద్ధానికి కూడా వెనుకాడబోమని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగ్చీ తేల్చి చెప్పారు. అమెరికా దాడులకు పాల్పడితే మధ్యప్రాచ్యంలోని వారి సైనిక స్థావరాలే తమ తదుపరి లక్ష్యాలని ఐక్యరాజ్యసమితికి ఇరాన్ ఇప్పటికే తెలియజేసింది.
ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా గత రెండు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంతగా మధ్యప్రాచ్యంలో సైన్యాన్ని మోహరించింది. ఇప్పటికే రెండు అమెరికా విమాన వాహక నౌకలు ఇరాన్ తీరానికి సమీపంలో ఉన్నాయి. ఖతార్, బహ్రెయిన్ వంటి దేశాల నుంచి వేలాది మంది సైనికులను వ్యూహాత్మక ప్రాంతాలకు తరలించింది. ఇరాన్ అగ్ర నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకోవడం పూర్తిస్థాయి యుద్ధానికి దారితీయవచ్చని, ఇది వినాశకర పరిణామాలకు కారణమవుతుందని అంతర్జాతీయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## ఆ సదస్సు టర్నింగ్ పాయింట్

స్వర్ణసాగరం న్యూఢిల్లీ

కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో భారత్ సాధించిన విజయాలు చూసి ప్రపంచ దేశాల అధినేతలు ఆశ్చర్యపోయారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఢిల్లీలో ఇటీవల నిర్వహించిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సును కీలక టర్నింగ్ పాయింట్‌గా పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏఐ శక్తిని ఎలా వినియోగించుకోవాలో దిశా నిర్దేశం చేయడానికి సదస్సు తోడ్పడుతుందని తెలిపారు. 'మన్ కీ బాత్'లో భాగంగా ప్రధాని మోదీ ఆదివారం దేశ ప్రజలనుద్దేశించి రేడియోలో ప్రసంగించారు. సదస్సుకు ప్రపంచ దేశాల అధినేతలు, పారిశ్రామిక వర్గాలు, సీఈఓలు, ఐఏ స్టార్టప్ రంగం ప్రతినిధులు, నవీన ఆవిష్కర్తలు హాజరయ్యారని గుర్తుచేశారు. "సదస్సులో ప్రధానంగా రెండు అంశాలు దేశాధినేతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. వారు అమూల్ పాల కేంద్రాన్ని సందర్శించారు. రైతులు తమ పాడి పశువులను ఏఐ టెక్నాలజీతో నిరంతరం గమనించే తీరు పరిశీలించామన్నా రు. మన ప్రాచీన గ్రంథాలు, విజ్ఞానం, రాతప్రతులను ఏఐ టెక్నాలజీతో పరిరక్షిస్తున్న తీరు, వాటిని నేటి తరానికి అందిస్తున్న వైనాన్ని చూసి ఆశ్చర్యపడ్డారు. సదస్సులో మూడు 'మేడిన్ ఇండియా' ఏఐ మోడల్స్ విడుదల చేశాం" అని వివరించారు.

**డిజిటల్ మోసాలతో జాగ్రత్త**

ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, డిజిటల్ అరెస్టుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మోదీ సూచించారు. "ప్రధానంగా వృద్ధులు ఈ మోసాల బారిన పడుతుండటం ఆందోళనకరం. బ్యాంకుల కేవైసీ ప్రక్రియను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకోవాలి" అన్నారు. టీ20 క్రికెట్ ప్రపంచ కప్‌లో విదేశాల తరఫున భారతీయ మూలాలున్న ఆటగాళ్లు చాలామంది ఆడుతుండటం పట్ల ప్రధాని హర్షం వెలిబుచ్చారు. "భారతీయులు ఎక్కడికి వెళ్లినా తమ మూలాలు మర్చిపోరు. భారతీయతకు ఇదొక హాల్‌మార్క్. తాము నివసిస్తున్న దేశాల అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారు. బానిసత్వ గుర్తులను శరవేగంగా వదిలించుకుంటున్నాం. భారతీయ సంస్కృతిని సూచించే చిహ్నాల విలువను గుర్తించడం మొదలైంది. ఈ దిశగా రాష్ట్రపతి భవన్ ముఖ్యమైన కార్యక్రమం నిర్వహిస్తోంది. సోమవారం రాజాజీ ఉత్సవ్ జరుగనుంది. రాష్ట్రపతి భవన్‌లో బ్రిటిష్ ఆర్కిటెక్ట్ ఎడ్విన్ లూటెన్స్ విగ్రహం స్థానంలో స్వతంత్ర భారత తొలి భారత గవర్నర్ జనరల్ సి.రాజగోపాలాచారి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.

**పరీక్షలంటే భయమొద్దు**

విద్యార్థులంటే పరీక్షల యోధులని మోదీ అన్నారు. "మీరు త్వరలో పరీక్షలు రాయనున్నారు. మార్కుల ఆధారంగా సత్తాను లెక్కగట్టలేరని తెలుసుకోండి. మీ ప్రతిభకు అవొక్కటే ఆధారం కాదు. పరీక్షల గురించి ఎన్నో సందేహాలుంటాయి. అలాగని ఆందోళన వద్దు మిమ్మల్ని మీరు విశ్వసించండి. చదివింది మనసుపెట్టి పరీక్షల్లో రాయండి" అని వారికి సూచించారు. కేరళ కుంభమేళాగా పిలిచే మామంగం సంప్రదాయాన్ని మోదీ ప్రస్తావించారు. ఈ వేడుక 250 ఏళ్లకు ఒకసారి జరుగుతుంది. పలు రాష్ట్రాల్లో రైతులు సాధించిన విజయాల గురించి కూడా ప్రధాని మాట్లాడారు.

## యూఎస్ పట్టభద్రుల్లో హిందువులే ఎక్కువ

స్వర్ణసాగరం వాషింగ్టన్

అగ్రరాజ్యం అమెరికాలో ఎక్కువ మంది ఉన్నత విద్యావంతులు, పట్టభద్రులు ఏ మతస్థులో తెలుసా? అందరూ అనుకుంటున్నట్లు క్రైస్తవులు కాదు. హిందువులే అగ్రస్థానంలో ఉన్నారు. వాషింగ్టన్‌కు చెందిన ప్యూ రీసెర్చ్ సెంటర్ తాజాగా ఈ విషయం వెల్లడించింది.
నాలుగేళ్ల కాలేజీ డిగ్రీ పూర్తిచేసిన పట్టభద్రులు ఏ మతానికి చెందిన వారన్న దానిపై 2023--24 రిలీజియస్ ల్యాండ్‌స్కేప్ స్టడీ (ఆర్‌ఎల్‌ఎస్) పేరిట ఈ సంస్థ విస్తృతంగా అధ్యయనం చేసింది. ఉన్నత విద్యావంతుల్లో అగ్రస్థానంలో హిందువులు, ఆ తర్వాతి స్థానంలో యూదులున్నట్లు తన నివేదికలో పేర్కొంది. అమెరికాలో ప్రతి 10 మంది హిందువుల్లో కనీసం ఏడుగురు బ్యాచిలర్స్ డిగ్రీ లేదా ఉన్నత విద్య అభ్యసించారు. అంటే 70 శాతం శాతం మంది ఉన్నత విద్యావంతులే. యూదుల్లో ఈ సంఖ్య 65 శాతం.
స్థానిక అమెరికన్లలో కేవలం 35 శాతం మంది ఉన్నత విద్య అభ్యసించారు. ఇతర మతస్థులు సగటు కంటే కొద్దిగా పైస్థానంలో నిలిచారు. వీరిలో ముస్లింలు, బౌద్ధులు, ఆర్థోడాక్స్ క్రైస్తవులున్నారు. ఆయా మతస్థుల్లో ప్రతి పది మందిలో కనీసం
నలుగురు బ్యాచిలర్స్ డిగ్రీ పూర్తిచేశారు. ప్రొటెస్టంట్ క్రైస్తవులు కూడా ఈ జాబితాలో నిలిచారు.
ఎవెలాంజికల్ ప్రొటెస్టంట్లు, క్యాథలిక్స్ సగటు కంటే దిగువ స్థాయిలో ఉన్నారు. వీరు చాలావరకు నల్లజాతివారే.
మొత్తం స్థానిక అమెరికా జనాభాలో పరిశీలిస్తే ప్రతి పది మందిలో నలుగురు మాత్రమే బ్యాచిలర్స్ డిగ్రీ అభ్యసించారు.
అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసం విషయంలో మతాల మధ్య చాలా వ్యత్యాసాలు ఉన్నట్లు తెలుస్తోంది.
వలసలు, తద్వారా స్థానిక జనాభా స్థితిగతుల్లో మార్పులు రావడమే ఈ వ్యత్యాసాలకు కారణమని ప్యూ రీసెర్చ్ సెంటర్ తమ నివేదికలో అభిప్రాయపడింది. హిందువులు, ముస్లింలు, బౌద్ధులు చాలావరకు ఇతర దేశాల అమెరికాకు వలసవచ్చి?చనవారే కావడం గమనార్హం. వీరు ఉన్నత విద్య లేదా ఉద్యోగాల కోసం, జీవనోపాధి కోసం వచ్చారు.
అమెరికాలో ఉద్యోగాల కోసం భారతీయులు అధికంగా తరలివస్తున్నారు. ఇందుకు హెచ్--1బీ వీసాలు వారికి తోడ్పడుతున్నాయి. ఈ వీసాలో అత్యధికంగా ప్రయోజనం పొందుతున్నది భారతీయులే కావడం గమనార్హం. అమెరికాలో టెక్నాలజీ, ఆరోగ్య సంరక్షణ, విద్యా రంగాలను భారతీయులు ప్రభావితం చేస్తున్నారు.

## 2026 ఎన్నికల్లో పెరంబూరు నుంచి పోటీ

తమిళనాడు రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ, 2026 అసెంబ్లీ ఎన్నికల కోసం తమ వ్యూహాలకు పదును పెడుతోంది. ఇందులో భాగంగా, పార్టీ అధ్యక్షుడు విజయ్ పెరంబూరు నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని కోరుతూ పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా తీర్మానం చేశాయి. ఉత్తర చెన్నైని రాబోయే రాజకీయ పోరుకు కేంద్రంగా మార్చాలన్న పార్టీ ఉద్దేశం దీని ద్వారా స్పష్టమవుతోంది. ఆదివారం చెన్నైలో జరిగిన పార్టీ సమావేశంలో టీవీకే ఎన్నికల ప్రచార నిర్వహణ కార్యదర్శి ఆదవ్ అర్జున ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. పెరంబూరు నుంచి విజయ్ పోటీ చేయాలన్నది కార్యకర్తలందరి ఏకగ్రీవ అభిప్రాయమని ఆయన తెలిపారు. ఈ తీర్మానానికి పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్. ఆనంద్ మద్దతు తెలిపారు. కార్యకర్తల మనోభావాలను గౌరవిస్తామని, వారి ఆకాంక్షను దళపతి విజయ్‌కు తెలియజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ డిమాండ్ వెనుక ఉన్న కారణాన్ని వివరిస్తూ ఆదవ్ అర్జున కీలక వ్యాఖ్యలు చేశారు. పేదరికం ఎక్కువగా, ప్రజల అవసరాలు అధికంగా ఉన్న నియోజకవర్గాల నుంచే పోటీ చేయాలన్నది తమ పార్టీ సిద్ధాంతమని, ఉత్తర చెన్నైలోని పరిస్థితులు దీనికి సరిగ్గా సరిపోతాయని అన్నారు. పెరంబూరు, కొళత్తూరు, లేదా ఆర్.కె. నగర్ వంటి ఉత్తర చెన్నై నియోజకవర్గాల నుంచి పోటీ చేసేందుకే విజయ్ కూడా మొగ్గు చూపుతున్నారని ఆయన వెల్లడించారు. ఇదే సమయంలో, అధికార డీఎంకేపై ఆదవ్ అర్జున విమర్శలు గుప్పించారు. చెన్నై డీఎంకేకు కంచుకోట అన్న వాదనను ఆయన తోసిపుచ్చారు. "ఇకపై చెన్నై టీవీకేదే" అని ప్రకటించి, ఆ అభిప్రాయాన్ని మార్చడానికే తాము రాజధాని నుంచి ప్రచారం ప్రారంభిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో డీఎంకే ఆధిపత్యం ఉందని చెబుతున్నా, స్థానిక బలమైన నేతలు ఇప్పుడు టీవీకే వైపు చూస్తున్నారని మంత్రి పి.కె. శేఖర్ బాబును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ పరిణామంతో, 2026 ఎన్నికల్లో చెన్నై కేంద్రంగా టీవీకే దూకుడుగా ప్రచారం చేయనుందన్న సంకేతాలు వెలువడుతున్నాయి.

స్వర్ణసాగరం
RNI No : APTEL/2020/13906
జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రతి ఇంటికీ హైస్పీడ్ ఇంటర్‌నెట్

-మొదటిపేజీ తరువాయి

పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు సంతకాలు చేశారు. సమావేశంలో కేంద్ర కమ్యూనికేషన్లశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

**ఇదీ ప్రాజెక్టు లక్ష్యం**

రాష్ట్రవ్యాప్తంగా 13,426 పంచాయతీలకు ఈ ప్రాజెక్టు ద్వారా సేవలు అందనున్నాయి. భారత్ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్ లిమిటెడ్ (బీబీఎన్‌ఎల్) మొదటిదశలో పనులు నిర్వహించిన 1,692 పంచాయతీల్లో నెట్‌వర్క్ అప్‌గ్రేడ్, బీబీఎన్‌ఎల్-2 దశలోని 11,254 గ్రామాల్లో డిజిటల్ కనెక్టివిటీని పూర్తిచేయడం, కొత్తగా ఏర్పడిన 480 పంచాయతీల్లో కనెక్టివిటీ కల్పించేలా చర్యలు తీసుకోవడం. డిమాండ్ ఆధారంగా 3,942 గ్రామాల్లో చిట్టచివరి వరకు కనెక్టివిటీ పెంచేఅంశంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

**టెలికాంలో సంస్కరణలు తేవాలని కోరా**

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'నేను తొలిసారి సీఎం అయ్యాక 1995లో బ్యాండ్‌విడ్త్ పెంచాలని బీఎస్‌ఎన్‌ఎల్‌ను అడిగా. పెంచిన బ్యాండ్‌విడ్త్‌తో కలెక్టర్ల కాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్‌లు పెట్టేవాడిని. టెలికాం రంగంలో సంస్కరణలు తేవాలని నాటి ప్రధాని వాజ్‌పేయిని కోరా. అప్పట్లో జాతీయస్థాయిలో వేసిన కమిటీకి సంస్కరణలు చేపట్టేందుకు వీలుగా నివేదిక ఇచ్చాం. ఆ తర్వాతే దేశవ్యాప్తంగా సంస్కరణలు అమలయ్యాయి' అని పేర్కొన్నారు.

**ఫైబర్‌నెట్ వ్యవస్థను వైకాపా పాడుచేసింది**

రాష్ట్రంలో ప్రతి ఇంటికీ కేబుల్, నెట్, ల్యాండ్‌లైన్ ఫోన్ సేవలు అందించేందుకు వీలుగా 2014-19 మధ్య ఫైబర్‌నెట్ వ్యవస్థను ఏర్పాటుచేసినట్లు సీఎం పేర్కొన్నారు. 'సుమారు 9.78 లక్షల ఇళ్లకు ఫైబర్‌నెట్ కనెక్షన్లు ఇచ్చాం. వైకాపా ప్రభుత్వం ఏపీ ఫైబర్‌నెట్‌ను పూర్తిగా ఇబ్బందుల్లోకి నెట్టింది. కనెక్షన్ల సంఖ్య 3.80 లక్షలకు పడిపోయింది. ఇప్పుడు కేంద్ర సాయంతో డిజిటల్ కనెక్టివిటీని పెంచుతున్నాం. దానివల్ల ప్రజలకు సేవలు కూడా చాలా సులువుగా అందుతాయి' అని సీఎం అభిప్రాయపడ్డారు.

**ఏపీకి దిగ్గజ సంస్థలు**

**- జ్యోతిరాదిత్య సింధియా**

ప్రధాని మోదీ నేతృత్వంలో గత 11 ఏళ్లలో టెలికాం రంగంలో పురోగతి సాధ్యమైందని కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా పేర్కొన్నారు. '22 నెలల్లో బీఎస్‌ఎన్‌ఎల్ 5జీ రోల్ అవుట్ పూర్తిచేయడం రికార్డు. దేశంలో 40 కోట్లమంది 5జీ వినియోగదారులు ఉన్నారు. 2030 నాటికి 100 కోట్లకు చేర్చడమే లక్ష్యం. ఏపీలో భారీ పెట్టుబడులకు ప్రపంచ దిగ్గజ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో భారత్‌నెట్ ప్రాజెక్టును వేగంగా అమలుచేస్తాం' అన్నారు.

**అన్ని గ్రామాలకు సెల్ నెట్‌వర్క్**

**- పెమ్మసాని చంద్రశేఖర్**

'రాష్ట్రంలో ఏబీఎన్‌పీ ప్రాజెక్టు ద్వారా 5 లక్షల కొత్త కనెక్షన్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఒక్కో కనెక్షన్‌కు రూ.10వేల చొప్పున కేంద్రం అందిస్తుంది. ఈ లెక్కన రూ.500 కోట్లు అందుతాయి. ఏబీఎన్‌పీ ప్రాజెక్టు పదేళ్ల నిర్వహణ కింద రూ.2,428 కోట్లు కేంద్రం అందిస్తుంది. మారుమూల ప్రాంతాలకు టెలికాం నెట్‌వర్క్ సేవలు కల్పించేందుకు 1,250 కొత్త టవర్లను ఏర్పాటుచేశాం. వాటిద్వారా 2,200 గ్రామాలకు నెట్‌వర్క్ అందుబాటులోకి వచ్చింది. మరో 900 టవర్లు ఏర్పాటుచేయనున్నాం. వాటిద్వారా సుమారు 1,600 గ్రామాలకు నెట్‌వర్క్ అందుబాటులోకి తేనున్నాం. దీనికి రూ.1,000 కోట్లు ఖర్చుచేస్తాం' అని కేంద్రమంత్రి పెమ్మసాని పేర్కొన్నారు.

# పని ఒత్తిడి పెంచి ప్రాణాలు తీస్తున్నారు

స్వర్ణసాగరం పటమట (విజయవాడ తూర్పు)

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేల భారంతో తాము వెట్టిచాకిరీ చేయాల్సి వస్తోందని, పని ఒత్తిడి పెంచుతూ ఉద్యోగులు ప్రాణాలు తీస్తున్నారని ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు ప్లానింగ్ రెగ్యులరైజేషన్ సెక్రటరీలు (డబ్ల్యూపీఆర్‌ఎస్) ఆందోళన వ్యక్తం చేశారు. డబ్ల్యూపీఆర్‌ఎస్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి సమావేశం ఆదివారం విజయవాడలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన అమరావతి జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గ్రామ, వార్డు సచివాలయాల కార్యదర్శులకు సరైన సర్వీస్ రూల్స్ లేకపోవటంతో ప్రమోషన్లు, వేతనాల వ్యవహారాల్లో జాప్యం జరుగుతోందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న సచివాలయాల ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గౌరవ అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ టౌన్‌ప్లానింగ్ టెక్నికల్ అఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్లానింగ్, రెగ్యులరైజేషన్స్ సెక్రటరీల ప్రమోషన్ చానల్ చేయుటానికి సర్వీస్ రూల్స్ సవరించి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 390 టీపీబీఓ పోస్టులు డబ్ల్యూపీఆర్‌ఎస్ ద్వారా భర్తీ చేయటానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

వారికి ప్రేసర్ పేస్కేల్ వర్తింపచేసేలా కృషి చేస్తామన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు యు.నవీన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పెద్దలు ఉన్నతాధికారులతో సంప్రదించి తమకు సబార్డినేట్ సర్వీస్ రూల్స్ వర్తింపచేసేలా కృషి చేయాలని కోరారు. సచివాలయాల సెక్రటరీలు ఎవరూ కూడా పనిఒత్తిడితో ప్రాణాలు కోల్పోవద్దని, విధి నిర్వహణలో సమస్యలుంటే ఉన్నతాధికారులు, తమ తోటి ఉద్యోగులు, అసోసియేషన్ సభ్యులను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. ఏపీ మున్సిపల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు, అమరావతి జేఏసీ రాష్ట్ర కోశాధికారి టి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులకు

# జిల్లా కేంద్ర బిందువు కావాలి

విజయవాడ, స్వర్ణసాగరం

భారతీయ విలువిద్య క్రీడకు ఉన్న పురాతనమైన చరిత్రను ప్రతి విరివిద్య క్రీడాకారుడు అవగాహన చేసుకోవడం ద్వారా క్రీడా పటిమ మరింత మెరుగుపరుచుకోవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్, చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీ, స్పోర్ట్స్ ఆథారటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, డిస్ట్రిక్ స్పోట్ ఆథారటీ, యన్.టి.ఆర్, కృష్ణాజిల్లా ఆర్చరీ అసోసియేషన్ సంయుక్తంగా 3వ యన్టిపిసి కేలో ఇండియా నేషనల్ ర్యాంకింగ్ ఫర్ ఉమెన్ (సీనియర్, జూనియర్, సబ్-జూనియర్) ఆర్చరీ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం విజయవాడ సిద్ధార్థ హోటల్ మేనేజ్మెంట్ కళాశాల ప్రాంగణంలో తొలి బాణం సంధించి ప్రారంభించారు. ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జెండాను టోర్నమెంట్ కాంపిటేషన్ డైరెక్టర్ అరుందతి సిలో, ఎ.పి.ఎ.ఎ. జెండాను ఒలింపియన్ తండ్రి బొమ్మదేవర శ్రావణ్ కుమార్ ఆవిష్కరించారు. అతి పురాతనమైన చరిత్ర కలిగిన అమరావతి నేటి విజయవాటికకు దేశంలోని వివిధ ప్రాంత్రాలను నుండి విచ్చేసి జాతీయ, అంతర్జాతీయ ఆర్చర్లకు స్వాగతం పలుకుతూ మీరంతా ఈ టోర్నమెంట్లో మంచి ఫలితాలు సాధించడం ద్వారా మీ ప్రాంతాలకు ఈ విజయాలు అందించాలని ఆర్చరీ అభివృద్ధి కోసం జిల్లాల అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు. క్రీడల అభివృద్ధి కోసం ప్రభుత్వం తలపెట్టిన ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేందుకు వందల సంఖ్యలో క్రీడాకారులు దరఖాస్తులు చేసుకుంటున్నారన్నారు. క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసంతో పాటు శారీరకంగా కూడా శరీరానికి దృఢత్వం వస్తుందన్నారు. ప్రతి క్రీడాంశానికి ఒక ప్రత్యేకత ఉన్నట్లే విలు విద్య క్రీడకు కూడా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉందన్నారు. నగరం నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులకు వేదిక కావాలన్నారు. కార్యక్రమంలో ఎ.పి.ఎ.ఎ. చైర్మన్ చెరుకూరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బి.వి.రమణ, కోశాధికారి చెరుకూరి కృష్ణకుమారి, కృష్ణాజిల్లా ఆర్చరీ అసోసియేషన్ కోశాధికారి గొట్టిపాటి ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.



## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ, స్వర్ణసాగరం

ఈ నెల 23వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం... పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్‌ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రెవెన్యూ క్లినిక్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా, అర్జీదారులు తమ అర్జీలను మీకోసం వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.



## తపాలాశాఖ సేవలను మరువలేం

-మొదటిపేజీ తరువాయి

వివరించారు. 'మిమ్మల్ని చూస్తే నాకు పాతరోజులు గుర్తుకొస్తున్నాయి. నేను చదువుకునే రోజుల్లో మేమంతా పోస్టుమ్యాన్‌పైనే ఆధారపడేవాళ్లం. ఉత్తరాలు పంపాలన్నా, ఫిర్యాదులు చేయాలన్నా పోస్టాఫీసుకు వెళ్లేవాళ్లం. ఏ వార్త అందాలన్నా, పార్సిల్ తేవాలన్నా పోస్టే ఆధారం. అలాంటి గ్రామీణ డాక్‌సేవక్‌ల సేవలు దేశచరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. స్టాన్‌ఫర్డ్, హార్వర్డ్ వర్సిటీల్లో చదివిన జ్యోతిరాదిత్య సింధియా కేంద్రమంత్రిగా ఉండడం గొప్ప విషయం. ఆయన కుటుంబంతో నాకు, తెదేపా వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌కు విడదీయరాని అనుబంధం ఉంది' అని పేర్కొన్నారు.

**33 శాతం డీబీటీ మీ ద్వారానే..**

'దేశంలో 1.64 లక్షల పోస్టాఫీసుల్లో 3 లక్షల మంది గ్రామీణ డాక్‌సేవక్‌లు ఉన్నారు. మన రాష్ట్రంలో 9,100 పోస్టాఫీసుల్లో 17వేలకు పైగా జీడీఎస్‌లు ఉన్నారు. నేను పెట్టిన సూపర్-6 సూపర్‌హిట్ అవడానికి ప్రధాన కారణం మీరు. 33% డీబీటీ మీ ద్వారానే జరిగింది. బ్యాంకింగ్, బీమా సేవలు, డీబీటీ అనుసంధాన సేవలు, డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు, పౌరసేవలు, ఈ-కామర్స్ లాజిస్టిక్ సేవలు.. ఇలా అనేకం మీద్వారా అందుతున్నాయి. జ్యోతిరాదిత్య సింధియా మీకో డ్రెస్‌కోడ్ డిజైన్ చేసి మీ గౌరవాన్ని పెంచడానికి ప్రయత్నిస్తున్నారు. డబ్బులే కాదు. గౌరవం కూడా ఉండాలి. జీడీఎస్‌లు జాతి కోసం, ప్రధాని మోదీ వికసిత భారత్ 2047 కోసం పనిచేస్తున్నారు. 11 ఏళ్లలో నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిన మనం.. అందరం కలిసి పనిచేస్తే 2047కు తప్పకుండా మొదటిస్థానాన్ని అందుకుంటాం. యంత్రాలు, ఏఐ ఏది వచ్చినా మానవస్పర్శకు ప్రత్యామ్నాయం కాదు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ఏ పార్సిల్ వెళ్లాలన్నా మీరుండాల్సిందే. ఇంత గొప్ప వ్యవస్థకు ఒక విజన్ ఇచ్చి మార్గనిర్దేశం చేస్తే అద్భుతాలు చేయగలరు. వికసిత భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్‌కు వెన్నెముకగా మారగలరు' అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

**80 దేశాల ప్రతినిధులు ఆశ్చర్యపోయారు**

'దిల్లీలో జరిగిన ఏఐ సదస్సుకు నేనూ హాజరయ్యా. 80 దేశాల ప్రతినిధులు మనం చేసే ఏఐ అప్లికేషన్లు చూసి ఆశ్చర్యపోయారు. కార్పొరేట్ రంగం, ప్రపంచంలోని అధినేతలు, మన వద్ద నేర్చుకునేందుకు ఆసక్తి చూపారు. ప్రధాని మోదీ అంత గొప్ప కార్యక్రమం చేశారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు వెళ్లి అర్ధనగ్న ప్రదర్శనలు చేయడం సరికాదు. దీన్ని అందరం ఖండించాలి' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**ఏపీ మోడల్‌గా ఉండాలి**

'ప్రపంచమంతా నిపుణులను పంపి అధ్యయనం చేయించి జీడీఎస్ వ్యవస్థను మెరుగ్గా తీర్చిదిద్దుతానని జ్యోతిరాదిత్య సింధియా చెప్పారు. ప్రతి జీడీఎస్‌కు ఎలక్ట్రిక్ సైకిల్ ఇస్తామన్నారు. ఏపీని మోడల్‌గా తీసుకుని ఆ ప్రాజెక్టును అమలుచేయాలని కోరుతున్నా. రాష్ట్రప్రభుత్వ సేవలను గ్రామీణ డాక్ సేవక్‌ల ద్వారానే ఇచ్చేలా కేంద్రమంత్రులిద్దరూ డ్రైవ్ చేయాలి' అని సీఎం కోరారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

-మొదటిపేజీ తరువాయి

ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఈ క్రమంలో విద్యార్థులు గంట ముందుగానే సెంటర్లకు చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షలు జరిగే అన్ని గదుల్లోనూ సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. పరీక్షల సందేహాలపై ఇంటర్మీడియెట్ విద్యామండలి కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు 1800--425--1531(టోల్ ఫ్రీ) నంబర్‌ను సంప్రదించవచ్చు.

## పదవీవిరమణ వరకూ పీవీ సునీల్‌కుమార్ సస్పెన్షన్

-మొదటిపేజీ తరువాయి

జూన్ 30న ఆయన పదవీవిరమణ చేసేవరకూ ఈ రెండింటిలో ఏది ముందైతే అప్పటివరకూ సస్పెన్షన్ కొనసాగుతుందని పేర్కొంది. సస్పెన్షన్ ఎత్తేస్తే ఆయన నిందితుడిగా ఉన్న కేసులో విచారణలను ప్రభావితం చేసే అవకాశం ఉందని, ఆధారాలు, సాక్ష్యాలు తారుమారు చేసే ప్రమాదముందని వెల్లడించింది. ఈ నెల 18న జరిగిన రివ్యూ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా సస్పెన్షన్ పొడిగిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు సీఎస్ కె.విజయానంద్ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. ఆయనపై విధించిన సస్పెన్షన్ గడువు ఈ నెల 24వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

**రఘురామకృష్ణరాజుకు చిత్రహింసల వెనుక కుట్ర వెలికితీయాలి**

'శాసనసభ ఉపసభాపతి కె.రఘురామకృష్ణరాజు నరసాపురం ఎంపీగా ఉన్న సమయంలో ఆయన్ను సీఐడీ కస్టడీకి తీసుకుని చిత్రహింసలకు గురిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డారనే ఫిర్యాదుపై గుంటూరు నగరంపాలెం పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసులో పీవీ సునీల్‌కుమార్ ప్రధాన నిందితుడు. ఈ కేసులో ఆయన దర్యాప్తు అధికారి ఎదుట హాజరైనా.. వాస్తవాలేవీ చెప్పలేదు. విచారణలో ప్రశ్నలన్నింటికీ సమాధానాలు దాటవేశారు. ఈ కేసులో ఆయనతో పాటు.. అప్పటి సీఐడీ డీఐజీ ఎం.సునీల్‌నాయక్‌ను ఇంకా లోతుగా విచారించాలి. ఈ చిత్రహింసల వెనుక ఉన్న విస్తృత కుట్రను వెలికితీయడం, రఘురామకృష్ణరాజును కొట్టడానికి వినియోగించిన ఆయుధాలు గుర్తించడం వంటివి ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ దశలో సస్పెన్షన్ ఎత్తేస్తే ఆయన తన పలుకుబడి, పరపతితో కేసుల దర్యాప్తు, విచారణను ప్రభావితం చేయడంతోపాటు, ఆధారాలు, సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశముంది' అన్న నిర్ణయానికి వచ్చిన రివ్యూ కమిటీ ఆయన సస్పెన్షన్‌ను పొడిగించాలని నిర్ణయించింది.

'వైకాపా హయాంలో సీఐడీ విభాగాధిపతిగా పనిచేసిన పీవీ సునీల్‌కుమార్.. అగ్రిగోల్డ్ బాధితులకు పరిహారం చెల్లింపుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను దుర్వినియోగం చేశారు. తెలంగాణలోని షాద్‌నగర్‌లో అగ్రిగోల్డ్ భూములు కొనుగోలు చేసిన వారిని కామేపల్లి తులసిబాబుతో కలిసి బెదిరించి భారీగా డబ్బు వసూలుచేశారు. సునీల్‌కుమార్ మళ్లించిన నిధులతో ఆయన కుమారులు రోహిత్ శౌర్య, హర్ష... దుబాయ్‌లో స్థిరాస్తి, హోటల్ వ్యాపారాలు చేస్తున్నారు' అంటూ రఘురామకృష్ణరాజు ఇచ్చిన ఫిర్యాదుపై ఏసీబీ విచారణ ఇంకా కొనసాగుతోంది. సాక్షుల విచారణ, వివిధ శాఖల నుంచి డాక్యుమెంట్ల సేకరణ ఇంకా పూర్తికాలేదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'లో సునీల్‌కుమార్ చేసిన వ్యాఖ్యలపై రెగ్యులర్ ఎంక్వైరీ నివేదిక ఇంకా రావాల్సి ఉంది. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని సస్పెన్షన్ పొడిగిస్తున్నామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వైకాపా హయాంలో సీఐడీ విభాగాధిపతిగా, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్‌గా పనిచేసిన పీవీ సునీల్‌కుమార్.. రాష్ట్రప్రభుత్వ అనుమతి తీసుకోకుండా తరచూ విదేశీ పర్యటనలకు వెళ్లారని, మరికొన్ని సందర్భాల్లో ఒక దేశానికి వెళ్లేందుకు అనుమతి పొంది మరో దేశంలో పర్యటించారంటూ తొలుత 2025 మార్చి 2న ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసింది. అనంతరం 2025 ఆగస్టు 28 వరకూ ఒకసారి, ఈ ఏడాది ఫిబ్రవరి 24 వరకూ మరోసారి సస్పెన్షన్ పొడిగించింది. ఆ గడువు ముగుస్తున్న నేపథ్యంలో రివ్యూ కమిటీ తాజాగా సమావేశమై సస్పెన్షన్ పొడిగించింది.

## హిందూపురంలో బాలయ్య సొంతిల్లు

స్వర్ణసాగరం అనంతపురం

హిందూపురం నియోజకవర్గం నందమూరి కుటుంబానికి ఒక కంచుకోట. దివంగత ఎన్టీ రామారావు నుంచి నేటి బాలకృష్ణ వరకు, ఈ గడ్డ నందమూరి వారసులకు ఎప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తూనే ఉంది. అయితే, గత పదేళ్లకు పైగా ఇక్కడ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న బాలయ్యపై ప్రతిపక్షాలు గురిపెట్టే ప్రధాన అస్త్రం 'స్థానికత'. ఈ విమర్శలకు శాశ్వత పరిష్కారం చూపుతూ, హిందూపురంలోనే తన సొంత ఇంటి నిర్మాణానికి బాలకృష్ణ భూమిపూజ నిర్వహించడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది.హిందూపురం నియోజకవర్గం నుంచి 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు హ్యాట్రిక్ విజయాన్ని అందుకున్న నందమూరి బాలకృష్ణ, గత 12 ఏళ్లుగా అక్కడ అద్దె ఇంట్లోనే నివసిస్తున్నారు. షూటింగ్‌లు ఉన్నప్పుడు హైదరాబాద్‌లో, రాజకీయ కార్యకలాపాల కోసం హిందూపురం వచ్చినప్పుడు ఆ అద్దె ఇంట్లో ఉండేవారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# “జంగమ సేవా సంఘం” ఆధ్వర్యంలో 12వ వార్షికవనభోజన మహోత్సవ వేడుకలు”





నెల్లూరు జిల్లా తోటపల్లి గూడూరు మండలం వరిగొండ గ్రామంలో వెలసిన జ్వాలాముఖి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం జంగమ సేవా సంఘం ఆధ్వర్యంలో 12వ వార్షికోత్సవం సందర్భంగా వనభోజన మహోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ చైర్మన్ కోడూరి రాజేశ్వరి, చినబాబి రెడ్డి ఆధ్వర్యంలో, పత్రి బ్రహ్మయ్య స్వామీజీ ఆశీస్సులతో శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం వేదమంత్రాలు నాదస్వర సంగీత ధ్వనుల మధ్య అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. జిల్లాలోని జంగమ కులస్తులు వేలాదిగా హాజరయ్యారు.వనభోజన మహోత్సవ గౌరవ అధ్యక్షుడు గంధవల్ల దశరధరామయ్య, కమిటీ జిల్లా చైర్మన్ మరియు నెల్లూరు 20వ డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్, జిల్లా కార్యదర్శి పంచాక్షరి మల్లయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. గోపూజ, పరమశివునికి అభిషేకం, వైద్య శిబిరం, రక్తపరీక్షలు, మందుల పంపిణీ, శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం, కమిటీ పరిచయ వేదిక, దాతల సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాలు, వనభోజనం, వివాహ పరిచయ వేదిక, చిన్నపిల్లలకు బహుమతుల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో, జిల్లా తెలుగుదేశం నేతలు పౌరసరఫరాల డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి, స్థానిక నేతలు సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,కమిటీ సభ్యులు కల్పం రమేష్, ఉద్దండి అమర లింగం, వీరశైవ కళ్యాణమండపం చైర్మన్ పూల శీనయ్య, ముత్యాల పిచ్చయ్య, డాక్టర్ సంజీవ్ కుమార్ దేశాయ్, డాక్టర్ శైలజ ఏకాంబరం, పుల్లూరు వెంకటకృష్ణ, యాగంటి వెంకట సునీల్, డాక్టర్ తెనాలి శ్రీహరి, గంధవల్ల ఉమా శంకర్, సర్వేపల్లి నాగరాజు, పుల్లూరు ప్రసాద్, పంచాక్షరి మురళి, తిరుమలపూడి రాజేష్, ముత్యాల సుధాకర్, గంగపట్నం గురునాథయ్య, ఎస్ ఎస్ నోబెల్ కేర్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ సుంకు ప్రసాద్, డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ వెన్నెల పురిటి, చిన్నపిల్లల వైద్య నిపుణులు, చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ సీఈవో సీతారామ నాయుడు, మధు, భవాని, చరణ్, వినాయక్, శబ్నా, యాస్మిన్, చంద్రశేఖర్, తోటపల్లి గూడూరు నేతలు ముత్యాల శ్రీనివాసులు, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు. మొత్తం మీద వన భోజన మహోత్సవం విజయవంతం చేయడంలో నిర్వాహకుల కృషిని కొనియాడారు

## గణనాధుని సేవలో కేంద్ర పౌర విమానాల శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు



**కాణిపాకం, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 22 :**

స్వామివారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి. కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రివర్యులు కింజరపు రామ్మోహన్ నాయుడు , మరియు మాజీ పార్లమెంటు సభ్యులు గల్లా జయదేవ్ , స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం అందజేసి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వామి వారి జ్ఞాపికను అందజేసిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడు , మరియు ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సీ.ఐ శ్రీధర్ నాయుడు, సూపర్డెంట్ వాసు, కాణిపాకం ఎస్సై నరసింహులు, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పరశురామేశ్వర స్వామి ఆలయంలో నూతన అన్నదాన భవనానికి భూమి పూజ...



**ఏర్పేడు స్వర్ణసాగరం ఫిబ్రవరి 22 :**

శ్రీ పరశురామేశ్వర స్వామి ఆలయం నందు నూతన అన్నదాన భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ అన్నదాన భవనాన్ని మైత్రి ఇన్ఫ్రా అండ్ మైనింగ్ సంస్థ వారు తమ సొంత నిధులతో నిర్మించనున్నట్లు తెలిపారు. భక్తులకు నిత్య అన్నదాన సేవలు మరింత సక్రమంగా అందించాలనే లక్ష్యంతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బత్తలగిరి నాయుడు గారు, ఆలయ పాలకమండలి సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొని భూమి పూజలో భాగమయ్యారు.అన్నదాన భవన నిర్మాణం పూర్తయితే భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆలయ అధికారులు తెలిపారు.

## “క్రియాశీలక ఉద్యమి సాధక్” విధివిధానాలను వెల్లడించిన”బొబ్బేపల్లి”పోస్టర్ ఆవిష్కరణ





**వెంకటాచలం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 22**

ఫిబ్రవరి 26 నుంచి మార్చి వరకు కొనసాగే క్రియాశీలక ఉద్యమి సాధక్ ప్రదాతలుగా నిర్వహించవలసిన విధివిధానాలనుసర్వేపల్లి జనసేన పార్టీ సమన్వయ నేత బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు వెల్లడించారు.ప్రతి ఒక్క ఉద్యమి 50 మందికి తగ్గకుండా సాధకులను నమోదు చేయాలనిసూచించారురాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సిన అవసరాన్ని వివరించారు.సర్వేపల్లి నియోజకవర్గంలోని 5మండలాలు వెంకటాచలం మనుబోలు పొదలకూరు ముత్తుకూరు తోటపల్లి గూడూరుమండలాలలో 100మంది ఉద్యమీలను నమోదు చేసి పార్టీ అధిష్టానానికి పంపించడం జరుగుతుందన్నారుఈ సమావేశంలో తోటపల్లి గూడూరుజనసేన పార్టీఅధ్యక్షులు అంకెం సందీప్ మనుబోలు మండల అధ్యక్షుడు పెనుబాక ప్రసాద్ ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం వెంకటాచలం మండల ప్రధాన కార్యదర్శి కే శివకుమార్ కార్యదర్శి ఎస్ శ్రీహరి వెంకటాచల మండలం నాయకులు పి మహేష్ఉప్పు పెంచలయ్య తోటపల్లి గూడూరు మండలం నాయకులు పల్లం రాజేష్ పర్వత సుబ్రమణ్యం మనుబోలు మండల నాయకులు జాకీర్ ఖాదర్ వలీ నీటి సంఘం డైరెక్టర్ పి మహేష్ జి ఆనంద్ చిన్న తదితరులు పాల్గొన్నారు

# గాంధీజీ ఆశ్రమంలో సర్వమత ప్రార్థనలు






**ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 22**

మండలంలోని పల్లిపాడుపినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో ఆదివారంసర్వమత ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సునీల్ మహాత్మా గాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రము నూలుమాల సమర్పించారు అదేవిధంగా ఆశ్రమ స్థల రాత పొణకాకనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రము మరియు నూలుమాల సమర్పించారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు కమిటీ సభ్యులు గంపల మంజుల నోట్ బుక్స్ ను అందజేశారు అనంతరం మహాత్మా గాంధీ ఆశయాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్ గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ నోబుల్ కేర్ వైద్యశాల ద్వారా ఉచిత వైద్య పరీక్షలు




**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 22**

మండలంలోని వరిగొండ శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో ఆదివారం నెల్లూరు జిల్లా జంగమ సేవా సంఘం వనభోజనమహోత్సవ సందర్భంగా ఎస్ ఎస్ నోబుల్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 500 మంది వారి వారి వ్యాధులకు సంబంధించిన చికిత్సలు జరుపుకొని ఉచితంగా మందులు పొందారు. ఈ శిబిరంలో వైద్యులు డాక్టర్ సుంకు ప్రసాద్ డాక్టర్ వెన్నెల డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ జంగమ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వనభోజన కార్యక్రమం లో వైద్య సేవలు అందించడం అదృష్టంగా భావిస్తున్నామని వారు తెలిపారు. తమకు అన్ని విధాల సహకరించిన జంగమ సేవా సంఘ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## విజయవంతంగా ముగిసిన వనభోజన మహోత్సవం నిర్వాహకులు వెల్లడి



**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 22**

నెల్లూరు జిల్లా జంగమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వనభోజన కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు సేవా సంఘం నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చిన జంగం కులస్తులకు కార్యక్రమ నిర్వహణలో సహకరించిన దాతలు అభిమానులు జ్వాలాముఖి ఆలయం చైర్మన్ కోడూరు రాజేశ్వరి శ్రీనివాసుల రెడ్డి దంపతులకు వైద్య శిబిరం ద్వారా ఉచిత చికిత్సలు జరిపిన ఎస్ ఎస్ నోబుల్ కేర్ వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు

## శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణాన్ని భక్తితో తిలకించిన జంగం కుటుంబీకులు





**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 22**

మండలంలోని వరిగొండ గ్రామంలో శ్రీ జ్వాలాముఖి ఆలయంలో ఆదివారం జంగం సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ పార్వతీ పరమేశ్వరులకళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో జిల్లాలోని జంగం కుటుంబీకులు తిలకించిశివపార్వతుల ఆశీస్సులు పొందారుహర హర మహాదేవ శంభో అంటూ మహిళలు అర్చకులతో శృతి కలిపారు.ఈ వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించడంలో విశిష్ట కృషి చేసిన ఆయా కమిటీల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు

# వైభవంగా వెంకటేశ్వర స్వామికి యానాదుల 4వ సమారాధన కార్యక్రమం





## చదువుతోని యానాదుల కుటుంబాలలో చైతన్యం
## - ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

వెంకటాచలం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 22

యానాదుల కుటుంబాల్లో మార్పు చదువుతోనే సాధ్యమని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. గొలగమూడిలో శనివారం చెంచులక్ష్మి యానాదుల జాగృతి సేవాసమితి, సింహపురి వైద్య సేవ సమితి, జయభారత్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించిన వెంకటేశ్వర స్వామికి యానాదుల 4వ సమారాధన కళ్యాణోత్సవంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ముందుగా వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వేదికపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. యానాదుల సమారాధన లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. గతంలో 2018, 2022లో జరిగిన కార్యక్రమాల్లో తాను పాల్గొన్నట్లు చెప్పారు. తిరుమలకు వెళ్లలేనివారి వద్దకే దేవ దేవుడిని తీసుకువచ్చి శ్రీనివాస కల్యాణం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. దాదాపు 350 మంది యానాదులు గోవింద మాల వేసి హిందూ ధర్మాన్ని ఇంటింటా ప్రచారం చేశారని చెప్పారు. యానాదుల జీవితాలు బాగు పడాలంటే తప్పకుండా తమ పిల్లలకు చదువు చెప్పించాలని, చదువు మాత్రమే వారికి ఇవ్వగల ఆస్తి అన్నారు. అలాగే మద్యపానానికి దూరంగా ఉండాలని చెప్పారు. ఈ మాట ఒక అన్నలాగా, తమ్ముడిలాగా, కుటుంబ సభ్యుడిలా చెబుతున్నానని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు గిరిజనుల అభివృద్ధి కోసం బడ్జెట్‌లో 9190 కోట్లు కేటాయించారని, అన్ని రంగాల్లో వారిని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. తాను కోవూరు ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గంలో యానాదుల అభివృద్ధికి కృషి చేస్తున్నానని చెప్పారు. యానాదుల కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నానని, దీనిపై ఇప్పటికే సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిసూచనలతో యానాదుల చదువులకు అండగా నిలిచేందుకు ముందుకు సాగుతున్నామన్నారు. ఐటీడీఏ కమిటీలో తాను మెంబర్ గా ఉండటం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. దీనిద్వారా యానాదుల అభివృద్ధికి నిరంతరం పనిచేస్తున్నామని, ప్రతి ఒక్కరూ వృద్ధిలోకి రావాలనే లక్ష్యం పెట్టుకున్నామన్నారు. ఆ శ్రీనివాసుడి ఆశీసులతో యానాదులందూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు, వందలాది మంది యానాదులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి ని మంత్రి కింజారపు అచ్చెం నాయుడు తో దర్శించుకున్న సోమశేఖర్ నాయుడు

ఐరాల, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 22 :



శ్రీవారి సేవలో మంత్రి అచ్చెం నాయుడు , మోతుకూరి సోమశేఖర్ నాయుడు. ఐరాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కింజారపు అచ్చెం నాయుడు తో కలసి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పూతలపట్టు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోతుకూరి సోమశేఖర్ నాయుడు.ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నట్టు సోమశేఖర్ నాయుడు తెలియజేశారు.

# తెలుగు యువత అధ్యక్షులు సాయి జయంతి రెడ్డి జన్మదిన వేడుకలు



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 22

కోవూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు సాయి జయంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను స్థానికబాలికల ఉన్నత పాఠశాల లో నిర్వహించారు, ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు సంబంధించి అవసరమైన విద్యాసామాగ్రిప్యాడు పెన్ను పెన్సిల్ రబ్బర్ వాటర్ బాటిల్ కిట్లను అందజేశారు, ఈ కార్యక్రమంలో కోవూరు టిడిపి నాయకులు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు పరీక్ష కిట్లను అందజేశారు ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు ఆయనకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ సందర్భంగా తెలుగు యువత నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు బాగా వ్రాసి స్కూలుకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలనికోరారుఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సాయిరెడ్డి, బెల్లంకొండ విజయ్, దొడ్ల మల్లికార్జున్ , గురు మహేష్, అనిల్ ,రాజేష్, హర్ష, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు...

# బెజవాడ జగదీష్ కుటుంబాన్ని పరామర్శించిన వేమిరెడ్డి దంపతులు



కోవూరు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 22:

బుచ్చిరెడ్డి పాలెం రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బెజవాడ జగదీష్ మాతృమూర్తి బుచ్చిరెడ్డి పాలెం మాజీ ఎంపీపీ మంజులమ్మ మరణించడం పట్ల నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గార్లు తమ సంతాపం వ్యక్తం చేశారు. దామరమడుగు గ్రామంలోని జగదీష్ నివాసానికి వెళ్ళి జగదీష్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జగదీష్ మాతృమూర్తి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తల్లిని కోల్పోవడం పూడ్చలేని లోటని ఈ క్లిష్ట సమయంలో జగదీష్ కుటుంబానికి దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గార్లు ఆకాంక్షించారు.పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న జగదీష్ కుటుంబంలో ఇటువంటి విషాదం చోటుచేసుకోవడం బాధాకరమని జగదీష్ కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు గారు తెలిపారు. బెజవాడ జగదీష్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి , మోర్ల మురళి, కె.వి శేషయ్య మరియు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సికిందర్ భాషా మిస్సింగ్.. కుటుంబ సభ్యుల ఆందోళన..



ఏర్పేడు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 22

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మునగలపాలెం పంచాయితీ, కుమ్మరకండ్రిగ గ్రామానికి చెందిన ఎస్. సికిందర్ భాషా 18-02-2026 సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిఅదృశ్యమయ్యాడు. ఈ ఘటనపై 20-02-2026న ఏర్పేడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఆచూకీ తెలిసిన వారు జx 9949191072 లేదా 7997199397 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు

# 75 రోజుల సమ్మెకు ఫలితం లేకపోతే దీక్షలు, సహకార సంఘాల యూనియన్ కఠిన హెచ్చరిక,

స్వర్ణసాగరం -తొట్టంబేడు,




రెండున్నర నెలలుగా న్యాయమైన కోర్కెల సాధన కోసం సమ్మె కొనసాగిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం ఆవేదనకరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ (జేఏసీ) నాయకులు విమర్శించారు. సహకార శాఖ అధికారులు సమస్యల పరిష్కారంలో చొరవ చూపడం లేదని ఆరోపించారు. తక్షణమే తమ డిమాండ్లను పరిష్కరించకపోతే సోమవారం నుంచి రిలే నిరాహార దీక్షలు ప్రారంభిస్తామని హెచ్చరించారు.ఈ మేరకు తిరుపతి జిల్లా యూనియన్ అధ్యక్షుడు పప్పు చిరంజీవి రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వేమాలయ కోటిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, శ్రీనివాసులు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

# ఈ - సైకిళ్ళ పంపిణి మరియు బ్యాంకు లింకేజీ రుణాలను పంపిణి మరియు స్వచ్ఛ రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అమర్

స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి ఫిబ్రవరి 22:-



చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి భావితరాల భవిష్యత్తు బాగు చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. బైరెడ్డిపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయం లో ఆదివారం ఎలక్ట్రానిక్ సైకిల్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ....మహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామన్నారు. దాంతోపాటు ప్రతి మహిళ ఓ పారిశ్రామికవేత్తగా ఎదగాలన్న లక్ష్యంతో విరివిగా రుణాలు సైతం అందిస్తున్నామన్నారు. కాబట్టి మహిళలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో పురుషులకు ధీటుగా రాణించాలని ఆయన సూచించారు. మహిళలు పురుషులతో సమానంగా ఆర్థిక పరిపుష్టి సాధించినప్పుడే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అదేవిధంగారాష్ట్రంలో ఏ ప్రభుత్వమైనా స్థిరంగా ఎక్కువకాలం కొనసాగితేనే అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడతాయని అన్నారు. ప్రజలు, మహిళలు ఈ విషయాన్ని గమనించి రాబోయే ఎన్నికల్లో సైతం కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలబడి అభివృద్ధి,సంక్షేమానికి బాటలు వేయాలన్నారు..అనంతరం స్వయం సహాయక గ్రూపు సభ్యులకు రూ.112.50 కోట్ల బ్యాంక్ లింకేజి, శ్రీనిధి చెక్కులను అందజేశారు.అదేవిధంగా వంద మంది లబ్ధిదారులకు ఈ- సైకిళ్లను పంపిణీ చేశారు. ఇలా ఉండగా ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు మహిళలు అపూర్వ స్వాగతం తెలియజేశారు. ఈ సైకిల్ పంపిణి అనంతరం స్వచ్ఛ రథాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. స్వచ్ఛ రథం యొక్క ఉపయోగాలను ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. మరోవైపు మసీదు అభివృద్ధికి రూ. 30 లక్షలు మంజూరు చేయించినందుకు మండల మైనారిటీ సోదరులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న,తహసీల్దార్ ప్రసన్న కుమార్, ఎంపీడివో ఉపేంద్ర, కూటమి నాయకులు కిషోర్ గౌడ, సుబ్రహ్మణ్యం శెట్టి, నాగరాజు, దిలీప్, భువన చంద్ర గౌడ్, చంద్రా రెడ్డి, అంబరీష్, పళని, అరుణ్ తదితరులున్నారు.

# ఈ అభ్యాస్ అకాడమీ ఆధ్వర్యంలో SAT పరీక్షలు





నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 22

నెల్లూరులోనినేతాజీ పైలెట్ స్కూల్లో ఈ అభ్యాస అకాడమీ హైదరాబాదు వారి ఆధ్వర్యంలోఆదివారం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ా ా ు . మూడో తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు సెకండ్ లెవెల్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షపేపర్లను అపస్మా జిల్లా కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి ట్రెజరర్ కృష్ణారావు నెల్లూరు సిటీ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి ఈ అభ్యాస అకాడమీ జోనల్ ఇంచార్జ్ సాయి మహేందర్ రెడ్డి తదితరులు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షల్లో పాల్గొనాలని విద్యార్థుల మధ్య పోటీ తత్వం ఉండాలని పాఠశాలలోని పరీక్షలు మాత్రమే కాకుండా జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి ఇలాంటి పోటీలకు విద్యార్థులు ఎప్పుడు సిద్ధంగా ఉండాలని తెలిపారు. జోనలించార్జ్ సాయి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో 3,000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో సెకండ్ లెవెల్ కి 350 మంది వచ్చారని వారికి పరీక్షలు ఆబ్జెక్టివ్ టైపులో ఓఎంఆర్ షీట్స్ ద్వారా నిర్వహించామని వీరిలో ప్రతిభ ఘనపరిచిన వారికి రాష్ట్రస్థాయి అవార్డులు ఇస్తామని తెలిపారు.

# ఘనంగా ప్రపంచ ఆలోచన దినోత్సవం



స్వర్ణసాగరం బుచ్చినాయుడు కండ్రిగ

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రపంచ ఆలోచన దినోత్సవం నిర్వహించారు.. ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 22 న స్కాట్ వ్యవస్థాపకులు లార్డ్ స్టీఫెన్ సన్ స్మిత్ బ్యాడన్ పావెల్ మరియు ఒలేవా బేడెన్ బ్రౌన్ జన్మదినశీ రోజున స్కాట్ జరుపుకుంటామన్నారు. ఈ సందర్భంగా, పాఠశాల స్కాట్స్ మరియు గైడ్స్ పిల్లలు అవర్ ఫ్రెండ్షిప్ అనే థీమ్‌తో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటలకు సర్వమత ప్రార్థన చేయడం జరిగింది. అనంతరం ఈ సంవత్సరం వరల్డ్ థింకింగ్ డే థీమ్ అవర్ ఫ్రెండ్షిప్ అనే అంశంపై ర్యాలీ నిర్వహించడం జరిగింది.. స్కాట్ అండ్ గైడ్స్ ఈ సంవత్సరం థీమ్ పై నినాదాలు చేశారు.కార్యక్రమంలో స్కాట్స్ పిల్లలు ఆలోచన శిక్షణ సెషన్లు, గ్రూప్ డిస్కషన్లు, స్కిట్‌లు, ఆలోచనా రచనల పోటీలు నిర్వహించారు. గైడ్స్ బాలికలు పర్యావరణం, సామాజిక సమస్యలపై ఆలోచనా సమావేశాలు పెట్టారు. స్కాట్ మాస్టర్ విజయ కుమార్ మార్గదర్శకత్వంలో 30 మంది పిల్లలు పాల్గొన్నారు. పిల్లలు తమ ఆలోచనల ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావాలనే సందేశాన్ని ప్రజలకు అందించారు.ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో సృజనాత్మక ఆలోచనా శక్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందాయని, స్కాటింగ్ విలువలను ప్రచారం చేయడంలో ఇది ముఖ్యమైనదని తెలిపారు. . ఈ కార్యక్రమంలో స్కాట్ మాస్టర్ విజయకుమార్, గైడ్ క్యాప్టెన్ కే జై శ్రీ , ఉపాధ్యాయులు శ్రీనివాసులు, వినోద్ , మెర్సీ వేద వల్లి రోహిణి శైలజ స్కాట్ అండ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తో జీవితాలు నాశనం





### కుటుంబీకులు యువతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### చింతోపు గ్రామంలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 22

గంజాయితో జీవితాలు నాశనం అవుతాయని కృష్ణపట్నం పోర్టు సిఐ రవి నాయక్ తోటపల్లి గూడూరు ఎస్సై వీరేంద్రబాబు పేర్కొన్నారు. ఇటీవల గంజాయి వాడకంతో యువత పెడ దోవ పట్టడం హింస కు పాల్పడడం తో జరుగుతున్న సంఘటనలు దృష్టిలో పెట్టుకొని పోలీసులు స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం మండలంలోని చింతోపు గ్రామంలో స్థానిక ప్రజలకు గంజాయి ప్రమాదంపై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కుటుంబ పెద్దలు తమ పిల్లలపై ప్రత్యేక నిఘా ఉంచి ఇటువంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా చూడాలన్నారు గంజాయి వాడడం ద్వారా జరుగుతున్న ప్రమాదాలను హింసలను గ్రామస్తుల దృష్టికి తెచ్చారు పోలీసుల సూచనలను గ్రామస్తులు శ్రద్ధగా వినడం జరిగింది

## నేడు టిడిపి పార్టీ కార్యకర్తలు సమావేశం



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. ఫిబ్రవరి 22

నేడు 23.2.2026 వ తేదీన సోమవారం ఉదయం 10 గంటలకి బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ ఆఫీస్ వద్ద అత్యవసర మీటింగ్ జరుగునని ఈ సమావేశం నందు మై టి డి పి యాప్ గురించి విషయం వివరంగా తెలియజేసి ప్రతి ఊరికి ఒక్కొక్క బ్యానర్ అందజేయడం జరుగుతుందని ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా టిడిపి పార్టీ గౌరవాధ్యక్షులు శ్రీ ఎన్ పి జయ ప్రకాష్ నాయుడు మండల పార్టీ అధ్యక్షులు ఎన్.పి ధరణి ప్రసాద్ పాల్గొంటారనికావున మండలంలోని క్లస్టర్ ఇంచార్జీలు యూనిట్ ఇన్చార్జీలు బూత్ ఇన్చార్జీలు గ్రామ కమిటీ నాయకులు , సర్పంచులు ఎంపీటీసీలు మరియు కార్యకర్తలుపాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయలని మండల పార్టీ కార్యదర్శి జనార్దన్ గౌడ్ తెలిపారు

## ఏపీ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 2026 స,,రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు.



బిజెపి సన్నారెడ్డి దయకర్ రెడ్డి

స్వర్ణ సాగరం (నాయుడుపేట)ఫిబ్రవరి 22.

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు (ఐ.పి.ఈ–2026)రాయబోతున్న విద్యార్థులందరికీ ఆదివారం మీడియా ద్వారా ఆంధ్ర ప్రదేశ్ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో,ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని సూచించారు. కష్టపడి చదివిన ప్రతిఫలం తప్పకుండా మంచి ఫలితాల రూపంలో దక్కుతుందని అన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని,తల్లిదండ్రులు కూడా పిల్లలకు ధైర్యం చెప్పాలని కోరారు.భవిష్యత్తు లక్ష్యాలను సాధించేందుకు ఈ పరీక్షలు ఒక ముఖ్యమైన మెట్టు అని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి విజయపథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు..

## ఏపీ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 2026 స,,రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు.

ఏబీవీపీ ప్రాంత ఎస్ ఎఫ్ డి కో కన్వీనర్ తడుకు చందు.

స్వర్ణ సాగరం (నాయుడుపేట)ఫిబ్రవరి 22.



ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు (ఐ.పి.ఈ–2026)రాయబోతున్న విద్యార్థులందరికీ ఆదివారం మీడియా ద్వారా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ప్రాంత ఎస్ ఎఫ్ డి కో కన్వీనర్ తడుకు చందు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తడుకు చందు మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో,ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని సూచించారు. కష్టపడి చదివిన ప్రతిఫలం తప్పకుండా మంచి ఫలితాల రూపంలో దక్కుతుందని అన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని,తల్లిదండ్రులు కూడా పిల్లలకు ధైర్యం చెప్పాలని కోరారు.భవిష్యత్తు లక్ష్యాలను సాధించేందుకు ఈ పరీక్షలు ఒక ముఖ్యమైన మెట్టు అని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి విజయపథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు..

## ఆదర్శ వృద్ధాశ్రమంలో అల్పాహార వితరణ..

### స్వేచ్ఛ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోట ఆదిలక్ష్మి ద్వితీయ వర్ధంతి...

ఏర్పేడు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 22:




వికృతమాల గ్రామంలోని శ్రీలక్ష్మి నరసింహ చారిటబుల్ ట్రస్ట్ ప్రాంగణంలో ఉన్న ఆదర్శ వృద్ధాశ్రమంలో ఆదివారం ఉదయం అల్పాహార వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.స్వేచ్ఛ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం దివంగత ఇట్టి కోట ఆదిలక్ష్మి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించగా, ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధులు మరియు వికలాంగులకు స్వయంగా అల్పాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్వేచ్ఛ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వంశీ యాదవ్ మాట్లాడుతూ, సమాజంలో నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులు, వికలాంగులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. కోట ఆదిలక్ష్మి గారి జ్ఞాపకార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతృప్తినిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు, అలాగే పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పట్టణ పార్టీ వ్యవస్థాపకుడు సభ నిర్వహించిన సీపీఎం

### జాన వెంకయ్య ను స్మరించుకున్న సీపీఎం

రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 22



రేణిగుంట సిపిఎం పార్టీ వ్యవస్థాపకుడు జాన వెంకయ్య సంస్మరణ సభ రేణిగుంట పాంచాలి నగర్ లోని రమణ ఇంటి వద్ద ఆదివారం ఉదయం 10 గంటలకు జరిగింది. కామ్రేడ్ జానా వెంకయ్య కుమార్తె జానా చైతన్య స్రవంతి, సిపియం సీనియర్ నాయకుడు చల్లా వెంకటయ్య కలిసి చిత్రపటానికి పూలమాల వేశారు. అందురు సంతాపం తెలిపారు. జానా వెంకయ్య ఈ నెల నెల్లూరు హాస్పిటల్ లో అనారోగ్యంతో 4-2-2026 మరణించారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ రేణిగుంటలో మార్క్సిస్టు బీజాలు వేసిన కర్షకుడు, కార్యకర్తలను ఆప్యాయతతో కాపాడుకున్న తోటమాలి అని అభివర్ణించాడు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం వ్యవస్థాపకుడు నిరంతరం బడుగు జనుల బావుటా నెత్తిన వాడు అని మార్క్సిస్టు సిద్ధాంతం అధ్యయన శీలుడు అని నరసింహులు తెలిపారు. కామ్రేడ్ జానా వెంకయ్య జ్ఞాపకాలను స్మరిస్తూ ఆయన నమ్మిన మార్క్సిస్టు సిద్ధాంతం బాటలో తను విద్యార్థి దశ నుండి చనిపోయేంత వరకు ఉద్యమ ప్రయాణం చేయడం, నిరాడంబరంగా నిబద్ధతో క్రమశిక్షణతో జీవించడం ఆదర్శవంతం అని ఓ.వెంకట రమణ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) లో పనిచేసిన గొప్ప వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని తిరుపతి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ద్వారా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా ఆయన చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. ఈ సంస్మరణ సభలో వామపక్ష నాయకులు, వెంకయ్య అభిమానులు నరసింహులు, హరికృష్ణ, జబ్బార్ జయలక్ష్మి, శివానందం, రాజేంద్ర, ఐజయ్య కుమార్ రెడ్డి , కుప్పస్వామి తదితరులు తమకు వెంకయ్యతో ఉన్న అనుబంధాన్ని, ప్రభావాన్ని పంచుకుని నివాళులు అర్పించారు. ఈ సభలో హరినాథ్, ఈశ్వరి, విమల, మహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# నాయుడుపేటలో జనసేన ‘మెంబర్ షిప్’ జోరు..!

### ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదుకు శ్రీకారం.

### మార్చి 10 వరకు బూత్ స్థాయిలో జనసేన సభ్యత్వాల పండగ.

### మెంబర్ షిప్ కార్డు ఉంటేనే పదవులకు అర్హత... సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్....ఏఎంసి ఉయ్యాల ప్రవీణ్ కీలక ఆదేశాలు..

స్వర్ణసాగరం(నాయుడుపేట)ఫిబ్రవరి 22.

జనసేన పార్టీ అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నాయుడుపేట పట్టణం మరియు రూరల్ పరిధిలో జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా ప్రారంభమైంది.ఏఎంసీ చైర్మన్ మరియు సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ ఉయ్యాల ప్రవీణ్ ఆదేశాల మేరకు నాయుడుపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు సభ్యత్వ




నమోదు వివరాలను వెల్లడించారు.కార్యకర్తలకు ఇన్సూరెన్స్ భరోసగతంలో రూ. 500 గా ఉన్న సభ్యత్వ రుసుమును ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూ.100 తగ్గించి ఇప్పుడు రూ. 400 కు కుదించినట్లు నాయకులు తెలిపారు. ఈ సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు ప్రమాద బీమా (ఇన్సూరెన్స్) మరియు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మెడికల్ అలవెన్స్ వంటి సౌకర్యాలు లభిస్తాయని వారు పేర్కొన్నారు.ఈ నెల 26 నుంచి మార్చి 10వ తేదీ వరకు ప్రతి గ్రామంలో ప్రతి బూత్ స్థాయిలో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా సాగనుంది. పవన్ కళ్యాణ్ ఆశయాలను నమ్మి పనిచేసే ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని కార్డు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డుల్లో మునుపెన్నడూ లేని రీతిలో సభ్యత్వాలను నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.పార్టీలో పదవులు ఆశించే వారు లేదా భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారు తప్పనిసరిగా క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉండాలని నాయకులు స్పష్టం చేశారు. పార్టీని నమ్ముకుని కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరూ తమ బలాన్ని నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ ప్రెస్ మీట్ లో జనసేన నాయకులు కృష్ణారావు మరియు ఇతర ముఖ్య నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు. ఈసారి సభ్యత్వాలను ఉద్యమి.సాధక్' 'ప్రధాత' అనే మూడు కేటగిరీలుగా వర్గీకరించినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అట్లా కృష్ణారావు, కార్యకర్తల పాల్గొన్నారు..

## దుకాణాల పరిశీలిస్తున్న అదానీ ఫౌండేషన్ హెడ్ రాజేష్ రంజన్.

### కృష్ణపట్నం చిరు వ్యాపారస్తుల దుకాణాలు పరిశీలన.



ముత్తుకూరు..( స్వర్ణ సాగరం)

కృష్ణపట్నం పోర్ట్ బైపాస్ రోడ్డు వద్ద చిరు వ్యాపారం సాగిస్తున్న కృష్ణపట్నం దుకాణాలను ఆదివారం అదాని ఫౌండేషన్ సి ఎస్ ఆర్ హెడ్ ఉన్నతాధికారి రాజేష్ రంజన్ పరిశీలించారు. 15 మంది వ్యాపారస్తులు కృష్ణపట్నం పోర్ట్ నుండి తరలి అక్కడ వ్యాపారం చేస్తుండగా సమస్య పరిష్కారం చేయాలని గ్రామస్తుల సూచనతో చిరు వ్యాపారస్తులు ఫౌండేషన్ కు విజ్ఞప్తి చేసుకోగా మౌలిక సదుపాయాలు కల్పించే ప్రక్రియలో దుకాణాలను ఆయన సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబాలను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నామని సదుపాయాలు కల్పించాలని వ్యాపారస్తులు విజ్ఞప్తి చేశారు. రేకుల షెడ్లు నిర్మాణం చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని కృష్ణపట్నం గ్రామానికి చెందిన చిరు వ్యాపారస్తులు కోరారు. ఏకేపీఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ తో ఈ విషయాన్ని చర్చించి సదుపాయాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు

## సదస్సుకు హాజరైన హిందువులు.



ముత్తుకూరు.. (స్వర్ణ సాగరం)

మండలంలోని నిర్వాసిత కాలనీ కమ్యూనిటీ హాల్ నందు ముత్తుకూరు ఖండ సద్భావాన సదస్సు ఆదివారం జరిగింది. హిందూ ధర్మాన్ని బలోపేతం చేస్తూ ఉన్నటువంటి లోపాలను సరి చేసుకునే విధంగా హిందూ సమాజ పెద్దలు సమావేశంగా నిర్వహించారు. సహప్రాంత ప్రచారక్ జనార్దన్ పాల్గొని సరస్సును నిర్వహించి కొన్ని విషయాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హిందూ సమాజ పెద్దలు పాల్గొన్నారు.

## డాక్టర్ జీవీబీ మురళీకృష్ణ కు జ్యోతిష వైభవ సేవక పురస్కారం.



ముత్తుకూరు.. (స్వర్ణ సాగరం)

తెలుగు రాష్ట్రాల్లో జ్యోతిష శాస్త్రం నందు నిష్ణాతులుగా పేరు గడిచిన ముత్తుకూరు మండల కేంద్రం వాసి జ్యోతిష శిరోమణి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణ జ్యోతిష వైభవ సేవక పురస్కారం అందుకున్నారు. సర్ సివి రామన్ అకాడమీ వారి 38వ ఉగాది మహోత్సవ పురస్కారాల్లో భాగంగా ఆదివారం విజయవాడ కేంద్రంగా తుమ్మలపల్లి కళాక్షేత్ర నందు నిర్వహించిన అరుదైన కార్యక్రమంలో అత్యున్నతమైన పురస్కారాన్ని తీసుకున్నారు. ఆధ్యాత్మికవేత్త శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షి, వ్యాపారవేత్త ,సినీ ప్రముఖులు అంబికా కృష్ణతన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## మాజీ చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మెన్ ఎం.బి. కుమార్ రాజా మనవరాలు నామకరణానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే లు



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. ఫిబ్రవరి 22

చిత్తూరు జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, రాష్ట్ర వైఎస్సార్ పార్టీ పాలఏకిరి సంఘం అధ్యక్షులు ఎం బి కుమార్ రాజా మనవరాలు నామకరణం కార్యక్రమం లో పాల్గొన్న పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్, పలమనేరు మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి లు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పేరు జీవితంలో ఎంతో పేరు ప్రఖ్యాతులు ఆయురారోగ్యాలతో కొత్త వెలుగులతో మిమనవరాలు జీవితం ఆనందమయం కావాలని శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే లలిత థామస్,రాష్ట్ర పాలఏకరి విభాగం అధ్యక్షులు ఎం.బి.కుమార్ రాజా,రాష్ట్ర మేధావుల విభాగం కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,రాష్ట్ర సోషియల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి,మాజీ రాష్ట్ర ఈడిగ కార్పోరేషన్ డైరెక్టర్ ఎల్లప్ప,మండల యువత అధ్యక్షుడు గజేంద్ర,మహేంద్ర,సతీష్,నవీన్, తదితరులు పాల్గొన్నారు

# హనుమంతుడి జన్మస్థలంలో గ్రాండ్‌గా మొదలైన 'జై హనుమాన్' రిషబ్ శెట్టితో భారీ సీక్వెల్!



విజయనగర సామ్రాజ్య పుణ్యక్షేత్రం, హనుమంతుడి జన్మస్థలంగా భావించే హంపిలోని అంజనాద్రి బెట్ట సాక్షిగా 'జై హనుమాన్' చిత్రానికి ఆదివారం అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఈ భారీ సీక్వెల్‌ను మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఈ వేడుకలో చిత్ర బృందంతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. గత ఏడాది కాలంగా రణవీర్ సింగ్ ప్రాజెక్ట్ వంటి ఇతర పరిణామాల వల్ల ఈ సినిమా ఆలస్యమైనప్పటికీ, నేటి పూజా కార్యక్రమాలతో పనులు అధికారికంగా ఊపందుకున్నాయి. ఈ చిత్రంలో హనుమంతుడి పాత్రలో 'కాంతార' ఫేమ్ రిషబ్ శెట్టి నటిస్తుండగా, రానా దగ్గుబాటి ఒక కీలక పాత్రలో మెరవనున్నారు. మొదటి భాగం హీరో తేజ సజ్జా కూడా ఈ సినిమాలో భాగం కావడం విశేషం. పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ 2026 మార్చి లేదా ఏప్రిల్ నెలల్లో ప్రారంభం కానుంది. మొదటి భాగం కంటే విజువల్స్ పరంగా అద్భుతంగా ఉండేలా 'అంజనాద్రి 2.0' పేరుతో సరికొత్త ప్రపంచాన్ని దర్శకుడు ప్రశాంత్ వర్మ సిద్ధం చేస్తున్నారు. భక్తి, యాక్షన్ కలగలిపి ఈ చిత్రాన్ని అద్భుత దృశ్యకావ్యంగా మలిచేందుకు చిత్ర యూనిట్ సన్నద్ధమవుతోంది.



# ఈ అవార్డ్ వారికే అంకితమిస్తున్నా: అల్లు అర్జున్

పుష్ప-2 మూవీకి ఉత్తమ నటుడిగా ఫిల్మ్ ఫేర్ అవార్డ్ రావడంపై ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ స్పందించారు. ఇంత అద్భుతమైన గౌరవం ఇచ్చినందుకు ఫిల్మ్‌ఫేర్‌కు ధన్యవాదాలు తెలిపారు. నన్ను ఇంతలా ప్రేమించే దేశంలో అవార్డ్ స్వీకరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. మీ అందరి ప్రేమ, ఆశీర్వాదాలకు తానెప్పుడు విధేయుడినని ట్వీట్ చేశారు. ఈ అవార్డ్‌ను హద్దుల్లేని నా అభిమానుల ప్రేమకు అంకితం చేస్తున్నట్లు బన్నీ ప్రకటించారు. కాగా..కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన 70వ ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్‌లో ఐకాన్‌స్టార్ ఉత్తమ నటుడిగా అవార్డ్ అందుకున్నారు. 2024లో విడుదలైన పుష్ప-2 చిత్రానికి ఈ ఘనత సొంతం చేసుకున్నారు. ఈ చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా సుకుమార్, బెస్ట్ మ్యూజిక్ ఆల్బమ్‌కు దేవీశ్రీ ప్రసాద్, ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ విభాగంలో రామకృష్ణ అండ్ మోనిక అవార్డులు అందుకున్నారు. అంతేకాకుండా 2024లో ఉత్తమ చిత్రంగా పుష్ప-2 నిలిచింది. ఈ చిత్రం తెలుగు ఇండస్ట్రీలో అత్యధికంగా ఐదు విభాగాల్లో ఫిల్మ్ ఫేర్ అవార్డులు కొల్లగొట్టింది.



# సోషల్ మీడియా ట్రోలింగ్.. సామ్ రియాక్షన్ ఇదే!

దర్శకుడు రాజ్ నిడిమోరును పెళ్లి చేసుకున్నాక సమంత ముఖం వెలిగిపోతోంది. ఒకప్పుడు విచారంగా కనిపించే తన ముఖం ఇప్పుడు వెయ్యి ఓట్ల బల్బులా ప్రకాశిస్తోంది. ప్రస్తుతం సంతోషకర జీవితం గడుపుతున్న సామ్ మా ఇంటి బంగారం అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. పెళ్లి తర్వాత ఆమె నుంచి వస్తున్న మొదటి సినిమా ఇదే కావడం విశేషం! ఈ చిత్రం మే 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

**ఏదీ నన్ను కదిలించలేదు**

ఇదిలా ఉంటే తాజాగా తను సోషల్ మీడియాలో అభిమానులతో చిట్‌చాట్ చేసింది. ఫ్యాన్స్ అడిగిన పలు ప్రశ్నలకు ఓపికగా సమాధానాలిచ్చింది. సోషల్ మీడియాలో వచ్చే ప్రశంసలు, విమర్శలపై మీరు ఎలా స్పందిస్తారు? అని ఓ వ్యక్తి అడిగారు. అందుకు సమంత స్పందిస్తూ.. ప్రశంసలు నన్ను కదిలించలేవు. అలాగే విమర్శలు కూడా నన్ను ఎఫెక్ట్ చేయవు. కానీ, నెగెటివిటీని నా ఇంటివరకు తీసుకొస్తే మాత్రం మిమ్మల్ని బ్లాక్ చేస్తాను.

**దానర్థం అదే..**

అలా నా స్పేస్‌ను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకుంటాను. మిమ్మల్ని బ్లాక్ చేశానంటే నేను బాధపడ్డానని కాదు. మీలాంటివారికి నాదగ్గర చోటు లేదని అర్థం అని రిప్లై ఇచ్చింది. మీలోని ఓ ఫన్నీ థింగ్ ఏంటని అడగ్గా.. కిందపడి మరీ నవ్వుతానంది. ఎక్కువ బాధ లేదా ఒత్తిడికి గురైనప్పుడు ఏం చేస్తారని అడగ్గా.. ధ్యానం చేస్తానని బదులిచ్చింది.

**సినిమా**

మా ఇంటి బంగారం సినిమా విషయానికి వస్తే.. ఇందులో సమంత పెళ్లయిన అమ్మాయిగా కనిపించనుంది. అలాగే ఆపద వచ్చినప్పుడు కత్తి పట్టేందుకు కూడా వెనుకాడని శివంగిగానూ అలరించనుంది. గుల్షన్ దేవయ్య కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహించింది.



# నిరాశపర్చిన రాజాసాబ్.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి ప్రభాస్ మరో ఛాన్స్!

గ్లోబర్ స్టార్ యాక్టర్ ప్రభాస్ రీసెంట్‌గా రాజాసాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. టాలీవుడ్ టాప్ లీడింగ్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కించిన ఈ చిత్రం బాక్సాఫీస్ ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి నిరాశనే మిగిల్చిందని చెప్పాలి. ఇదిలా ఉంటే ప్రభాస్ మరోసారి ఇదే బ్యానర్‌లో సినిమా చేసేందుకు రెడీ అవుతున్నాడన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఫెయిల్యూర్ తర్వాత ప్రభాస్ నిర్మాత టీజీ విశ్వప్రసాద్‌ను కలిసి మరో సినిమా చేస్తానని హామీనిచ్చాడట. బాక్సాఫీస్ ఫలితాలతో సంబంధం లేకుండా ప్రభాస్ తీసుకున్న ఈ నిర్ణయం మరోసారి తన గొప్ప మనసును చాటుతోంది. ప్రభాస్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రీయూనియన్ ప్రాజెక్టుకు సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుందట. మరి ఈ సినిమాను డైరెక్ట్ చేయబోయేది ఎవరో..? ప్రభాస్ స్టార్‌డమ్‌కు తగ్గకుండా ఎలివేట్ చేసేలా ఈ కొత్త ప్రాజెక్టు ఉండాలని ఆశిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎప్పుడెప్పుడు అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఉంటుందా..? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. ప్రభాస్ ఖాతాలో ప్రస్తుతం సలార్ 2తోపాటు ఫౌజీ, స్పిరిట్ సినిమాలున్నాయి.